Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.11.20.1.2
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:11(1), November: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2022
Publication Date:10th December 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# Telugu Sahityam - Shree

# తెలుగు సాహిత్యం – స్త్రీ

**Dr. Bashetty Latha**
Lecturer in Telugu
Kurnool. A.P.
Cell : 96662 41858
bashetty.latha2@gmail.com

**“స్త్రీ లేకపోతే జననం లేదు**

**స్త్రీ లేకపోతే గమనం లేదు**

**స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు”** అని చెప్పారు పెద్దలు. అలాంటి స్త్రీ యొక్క స్థానం తెలుగు సాహిత్యంలో ఎలా ఉందో, స్త్రీ యొక్క ప్రస్థానం ఏమిటో ఈ పత్రంలో చూద్దాం –

‘స్త్రీ’ అంటేనే ఈ సృష్టిలో అందమైన వరం అనీ, ప్రేమ, అనురాగాలకు నిలయమనీ, ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా, అక్కగా ఇలా ఏ పాత్ర ఇచ్చినా పుట్టిన నుండి చనిపోయేవరకు తన జీవితంలోని ప్రతి పాత్రను అద్భుతంగా చాకచక్యంగా నిర్వర్తించే సత్తా ఉన్న మహిళగా చాటి చెప్తుందీ ‘స్త్రీ’ అనే పదం. సృష్ట ప్రారంభమైన నుండి తన కన్నా తను కుటుంబం, భర్త, బిడ్డల గురించి లోతైన ఆలోచన చేస్తూ తనవాళ్ళ కోసం అహర్నిశలు కష్టపడే అలుపెరుగని బాటసారి స్త్రీ. అందుకే అంటారు “అమ్మను మించిన దైవమున్నది” అని, ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందని, ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకేగా అన్నారు పెద్దలు. చివరికి బ్రహ్మ అయినా ఒక అమ్మ కడుపులో పుట్టాల్సిందే. అందుకే “కంటే కూతుర్నే కనాలి” అని పెద్దలు ఊరకే చెప్పలేదు, వారి అనుభవంతో చెప్పారు.

ఈ ప్రపంచంలోని బంధాలు, స్నేహాలు నిలవాలి, కలవాలన్నా ఒక్క స్త్రీవల్లే సాధ్యమవుతుంది. అందుకే చెప్పారు పెద్దరు. ఒక స్త్రీ తన కుటుంబంలో మంచిగా ఉంటే దీపం వెలిగించగలదు, అదే కోపంతో రగిలిపోతే అదే దీపపు దివిటీతో భద్రకాళియై ఆ ఇంటికి నిప్పంటించగలదు. మగవారికన్నా స్త్రీలకే కసి, పట్టుదల ఎక్కువ అని నొక్కివక్కాణించి చెప్పొచ్చు. ఒక ఝాన్సీలక్ష్మీబాయి, సరోజినీనాయుడు, మదర్థెరిస్సా, మేరీకోమ్, కిరణ్‌బేడి, కల్పనాచావ్లా, మిథాలీరాజ్, ఇందిరాగాంధీ, ఎంతోమంది భారతదేశంలో స్త్రీ ఖ్యాతిని గొప్పస్థానంలో కూర్చోబెట్టారు.

స్త్రీ గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అయితే ఆ స్త్రీ యొక్క ప్రస్థానం మన తెలుగు సాహిత్యంలో ఎలా నడిచిందో గమనిద్దాం –

ప్రాచీన కాలం నుండి ‘స్త్రీ’ యొక్క స్థానాన్ని గమనించినట్లైతే ఎక్కువ మంది స్త్రీలు భర్తకు సేవ చేయడమే గొప్పగా భావించేవారు. కాని ఋగ్వేదం ప్రకారం స్త్రీకి మహిత, పత్ని జాయ అనే అర్థాలు కన్పిస్తాయి. ఇంకా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:11(1), November: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2022
Publication Date:10th December 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.11.20.1.2
www.ijmer.in

పురాణాలలో గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన స్త్రీలల్లో కొద్దిమంది పేర్లు కన్పిస్తున్నాయి. వాళ్ళు లోపాముద్ర, గార్గి, మండనలు, దేవహూతి, ఇలా కొద్దిమందికి మాత్రమే గౌరవస్థానం సాహిత్యంలో కన్పిస్తుంది. మిగతావారు అందరూ జీవించడమే భర్తల కోసం అన్నట్లుగా చిత్రీకరించారు. భర్త సుఖం కోసం ఏదైనా చేయగల, చేసిన స్త్రీలుగా సావిత్రి, ఉమ, సతి, వీరు నిస్వార్థ ప్రేమకి చిహ్నంగా కన్పిస్తున్నారు.

కాంచనపల్లి కనకమ్మ గారు చదువు అంటే స్త్రీ యొక్క హృదయాన్ని చదవడమే అంటారు.

**"చదువనగా స్త్రీ హృదయము**
**చదువుట వేరొండుగాదు చదువుల వానిన్**
**ముదితల కృప లేకుండిన**
**విదితంబగు నెట్లు బ్రహ్మవేత్తలకన్"**

బ్రహ్మాది దేవతలకు అందరికీ స్త్రీ సహాయం లేకుండా ఏ విద్యా రాదని, ఒక మగవానికి అద్భుతశక్తి సామర్థ్యాలు, గుణగణాలు, అందచందాలన్నీ ఒక తల్లిగా, ప్రేయసిగా ఒక్కో రూపాల్లో ఒక్కోసారి అదించాల్సిందే. మగవారిలో దాగివున్న ఆత్మవిశ్వాసాన్ని బయటికి తీసి వారిలో చైతన్యాన్ని రగిల్చింది మహిళలే.

**ఉదా :** ఖడ్గతిక్కన యుద్ధ నుండి వెనక్కి తెరిగి వచ్చినపుడు 'చానమ్మ' అతడికి ఆడవారిలాగా పసుపు పెడుతుంది. ఇక్కడ ఒక మంచి పద్యం చెప్పుకోవాలి.

**"పగరకు వెన్నిచ్చినచో**
**నగరె నిను మగతనంపు నాయకులెందున్**
**ముగురాడవారమైతిమి**
**వగపేటికి జలకమాడ వచ్చిన చోటన్"**

అని భార్య చేసిన అవమానానికి బాధపడుతున్న ఖడ్గతిక్కనకు తల్లి కూడా భోజనంలో విరిగిన పాలను వడ్డించిందట. చివరకి ఈ అవమానాలను తట్టుకోలేక మళ్ళీ యుద్ధానికి వెళ్ళి విజయుడిలాగా ప్రాణాలొదిలాడు ఖడ్గతిక్కన. ఇలా మగాడిలో ఆత్మవిశ్వాసాన్ని ప్రేరణను అందించిన స్త్రీగా చానమ్మ కన్పిస్తుంది.

అలాగే శివాజీ తల్లి, నెపోలియన్ అమ్మ అనేకమంది తల్లులు తమ బిడ్డల శక్తిసామర్థ్యాలను బయటికి తీసినవారే.

స్త్రీలు ఎంత గొప్ప తెలివితేటలు కల్గిన వారైనప్పటికీ, ప్రాచీన కాలంలో కొద్దిగా విలువ లేనివారిగానే భావించేవారు. స్త్రీ బుద్ధిశక్తిని అడుగడుగునా అవమానించారు. ఆమెను అన్ని రంగాల్లో చిన్నచూపే చూశారు. తరాలు, యుగాలు మారినా తారతమ్యాలు మాత్రం మారలేదు అని చెప్పొచ్చు. కుటుంబవ్యవస్థ విషయానికి వస్తే కుటుంబంలో భర్తే గొప్ప అని అహంకారం నేటికీ కన్పిస్తుంది. స్త్రీని ఒక వస్తువుగా చూడటం కన్పిస్తుంది. బైబిల్‌లో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:11(1), November: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2022
Publication Date:10th December 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.11.20.1.2
www.ijmer.in

కూడా 'స్త్రీ'ని అనర్థాలకు మూలంగా చిత్రీకరించారు. ఒక గొప్ప ప్రవక్త స్త్రీని గురించి "thou art the devil's gate the betrayer of the tree the first deserte of the devine law" అంటాడు. స్త్రీ సైతాన్‌కి ద్వారం వంటిదని, దేవతా నియమాలను, ధర్మాన్ని మొదటిసారిగా విడిచిపెట్టినావు అని దీనర్థం. స్త్రీని స్మృతికారులు కూడా నరకద్వారంగా భావించారు. స్త్రీ తన నిర్ణయాలను సొంతంగా తీసుకోవడం నచ్చేది కాదు.

తెలుగు సాహిత్య రచనారంగంలో చిన్నచూపు చూసినా, కవయిత్రులు తన రచనలతో మగవారికి ధీటుగా సాహిత్యాన్ని రాశారు. అయినప్పటికీ స్త్రీల బుద్ధి సామర్థ్యాలను తక్కువగా చూసినట్లు కన్పించే కొన్ని సందర్భాలు ఇక్కడ మీ ముందుంచుతున్నాను :

1. ఆదికవి నన్నయ – "మగువ లెరుగగలరె" (కద్రువ వినుతల గాథ)
2. ప్రబంధ పరమేశ్వరుడు – "వనితలకు పరిజ్ఞానం లేదు" (ధర్మవ్యాధోపాఖ్యానం)
3. కవిసార్వభౌముడు – "తథ్యమిథ్యాలి లిక్షిముగ్ధలకు కలదె (శృంగారనైషధం)
4. వికటకవి తెనాలిరామలింగడు – "ఉవిదలకు బుద్ధి పెడతల నుండుగాదె (పాండురంగ మహాత్మ్యం)

ఈ విధంగా అందరూ తీర్మానించినా, ఎన్ని అవమానాలు చేసినా, వాటన్నింటిని చాటుకొని స్త్రీలు అబలలు కాదు, ఆత్మవిశ్వాసానికి ప్రతీకలు అని సమాజానికి చాటిచెప్పారు.

పురాణాలలో గమనించినట్లైతే రామాయణంలో సీత మహాపతివ్రత తన ఇష్టా, అయిష్టాలకు స్థానం లేకుండా భర్త వెంటే అడవులకు వెళుతుంది. 'తార' పాత్ర సొంత నిర్ణయాలు తీసుకొనే మహిళగా కన్పిస్తుంది. 'తార' తను భవిష్యత్తులో జరుగబోయే సంఘటనలను ముందుగానే ఊహించగల శక్తిసామర్థ్యాలు, గొప్ప రాజనీతిజ్ఞురాలు. భర్తను చంపినా రామున్ని అవతార పురుషుడిగా నిర్భయంగా కొనియాడిన మహిళగా కన్పిస్తుంది. ఇక ఊర్మిళ తన భర్త తిరిగి వచ్చే వరకు భర్తకోసం బాధపడుతూ, తన జీవితాన్ని వృథా చేసుకొన్న మహిళగా కన్పిస్తుంది. 'శబరి' యొక్క కథలవల్లే రామాయణానికి, రాముడికి చాలా ఉదారస్వభావం కలవాడని పేరుప్రఖ్యాతులు వచ్చాయి. స్త్రీత్వం అనే మాటకు సీత రామాయణంలో కన్పిస్తుంది.

ప్రాచీనకాలమైన వేదకాలంలో కొద్దిగా గౌరవమర్యాదలు పొందిన స్త్రీ అనంతర కాలంలో అనేక సామాజిక దురాచారాలకు బలైందని చెప్పొచ్చు. అవి : సతీసహగమనం, బాల్యవివాహం, పరదా పద్ధతి, విధవా పునర్వివాహం వంటి హింసలకు ప్రాచీన స్త్రీలు అనుభవించారు. నేటికీ ఆధునిక కాలంలో కూడా అత్యాచారాలు, వరకట్నపు వేధింపులు, భ్రూణహత్యలు, ఈవ్‌టీజింగ్, యాసిడ్‌దాడులు జరుగుతూనే ఉన్నాయి.

చలం గారన్నట్లుగా : స్త్రీకి శరీరం ఉంది. దానికి వ్యాయామం కావాలి. ఆమెకు మెదడు ఉంది. దానికి జ్ఞానం ఇవ్వాలి. ఆమెకు హృదయం ఉంది దానికి అనుభవం ఇవ్వాలి, అనే మాటలను సమాజంలోని ప్రతిఒక్కరు పట్టించుకోవాలి. కానీ నేడు ఆమెకు శరీరం ఉంది కదా అనుభవించాలి, ఆమెకు మనసు ఉంది కదా దాన్ని నొప్పించాలి. ఆమెకు హృదయం ఉంది కదా ఎలాగైనా మోసం చేయాలి అనే ఆలోచనలతో నేటితరం కన్పిస్తుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:11(1), November: 2022
Online Copy of Article Publication Available (2022 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2022
Publication Date:10th December 2022
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.11.20.1.2
www.ijmer.in

ప్రపంచం నలువైపుల నుండి మారుమూల గ్రామం వరకు అంతా ప్రపంచీకరణ ప్రభావంతో చాలా ప్రగతి సాధిస్తూ సాంకేతికతలో అనేక మార్పులను తీసుకొస్తున్న యుగంలో ఉంటున్నాం. స్త్రీలపై చేసే దౌర్జన్యాలలో అనేక కొత్త రూపాలు మారడమేనా ప్రగతి? చక్కగా చదువుకుంటే అయినా ఈ ఘోరాలు తగ్గుతాయేమోనని ఆశిస్తే, ఎంత గొప్ప చదువులు చదివినా మగవారిలో కొద్దిమంది వంకరబుద్ధి మారడంలేదు. ఆనాడు రాక్షసకులంలో పుట్టిన హిరణ్యకశిపుడు కూడా తన కొడుకైన భక్త ప్రహ్లాదునికి విద్యాభ్యాసం చేయించే ముందు ఏది మంచో, ఏది చెడో తెలుసుకోవడానికే అంటాడు. అలాంటి రాక్షసులే చదువు విలువ తెలుసుకొని మసలుకొంటే, మనుషులమైన మనం మాత్రం పశువులకన్నా రాక్షసుగా వ్యవహరిస్తున్నాము.

**ముగింపు :**

ఈ భూమ్మీద అన్ని జీవరాశుల్లా స్వేచ్ఛగా బ్రతికే హక్కు స్త్రీలకు ఉండాలి. అప్పుడే ప్రంచం అసలైన ప్రగతి సాధిస్తుంది. ముఖ్యంగా మగవారి ఆలోచనల్లో మార్పులు రావాలి. మనిషి ప్రవర్తనను నిర్ధారించే రెండు అంశాలు నేడు దారితప్పాయి.

1. పాఠశాల చదువు
2. కుటుంబు బాంధవ్యాలు.

పిల్లల్ని కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిస్తున్నారే కానీ, పిల్లలు తమ తోబుట్టువులతో, ఆడవాళ్ళతో ఎలా మెలగాలో నేర్పించాలి. స్త్రీలను తక్కువ చేసి చులకనగా చూసే సందర్భాలు రాకుండా జాగ్రత్తలు చెప్పాలి. డబ్బులివ్వడంతో సరిపెట్టకుండా, ఆ డబ్బులను ఎలా ఉపయోగిస్తున్నాడో గమనించాలి. తన చుట్టూ ఉన్న స్నేహితులను తల్లిదండ్రులు పరిశీలిస్తూ ఉంటాలి. మంచి విలువలతో కూడిన జీవితాన్ని మనం ఆచరిస్తూ మన పిల్లలకు నేర్పించాలి. రాబోయే తరాలకు విలువలను ఆస్తిగా పంచివ్వాలి. ముఖ్యంగా నేటి యువత స్త్రీ మనసుని తెలుసుకొని మసలుకోవాలి. స్త్రీ పురుషులిద్దరూ సమానమేనన్న భావన ఆచరణలోకి రావాలి. వస్తుందని ఆశిస్తూ సెలవు.

స్వస్తి

**ఆధారగ్రంథాలు :**

1. ఆధునిక సాహిత్య విమర్శ – స్త్రీవాద దృక్పథం – కాత్యాయనీ విద్మహే, 2005.
2. ఆంధ్రసాహిత్య చరిత్ర, పింగళి లక్ష్మీకాంతం, ఆం.ప్ర. సాహిత్య అకాడమీ, 1974.
3. తెలుగు భారతి సాహితీ ప్రస్థానం – ద్రవిడ విశ్వవిద్యాలయం, 2016.
4. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. భూమిక. ఓఆర్‌జి.
5. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. రచన. నెట్